Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 277 పేజీలు 8 వెల : 5 గురువారం 02 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు

ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్



## చేనేతరంగానికి ఉచిత విద్యుత్

ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత



## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్

"25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారు. నెల్లూరుకు నౌకాశ్రయాలు ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ కూడా వస్తుంది. ఇక్కడి అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు. జువ్వలదిన్నె మీద అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇప్పించే బాధ్యత నాది. రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తే ఊరుకోను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ”




# అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు

స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

రాజధానిపై ఉన్న సందిగ్ధతకు ఇక తెరపడినట్లే

ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి:చట్టబద్ధత బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా వింజమూరు ప్రజా వేదిక సభలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని, ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్రకు ఆరు సూత్రాలతో ముందుకెళుతున్నట్లు చెప్పారు."ఐదేళ్లు అరాచక, విధ్వంస పాలన సాగింది. వైకాపాది మూడు ముక్కలాట, మూడు రాజధానులు నినాదం. అమరావతి మీద దుష్ప్రచారం చేశారు. అమరావతికి చట్టబద్ధత కోసం తీర్మానం చేసేందుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం పెడితే జగన్ రాలేదు. ప్రజల ఆమోదం పొందిన రాజధాని విషయంలో ఇంత కక్ష పెట్టుకోవడాన్ని ఏమనాలి? ఇక అలాంటప్పుడు ఆ పార్టీ ఎందుకు? ఇలాంటి నేతల వల్ల ఎవరికి ఉపయోగం? ఎవరు ఏం చేసినా భవిష్యత్తులో రాజధాని అమరావతిని అంగుళం

కూడా కదపలేరు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరం జలాలు ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 తీసుకొచ్చాం.



## అమరావతికి చట్టబద్ధత ఐదుకోట్ల

# ఆంధ్రుల విజయం

### చంద్రబాబు దూరదృష్టి వల్లనే సాకారం

విషం చిమ్ముతున్న వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు

అమరావతికి సహకరించిన మోడీ, అమిత్ షాలకు ధన్యవాదాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలివని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని.. లోక్ సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు. అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు బలమైన గుణపాఠం నేర్పిస్తారని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో.. అమరావతి ప్రజారాజధానిగా, భావితరాల అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 'లోక్ సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఈరోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలుస్తుంది. అమరావతిని ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ అమరావతి బిల్లు ఆమోదం పొందడం ప్రజా సంకల్పం, స్థైర్యం, ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. రాజధానికి 33,000 ఎకరాలకు పైగా భూమిని అప్పగించి సాటిలేని త్యాగం చేసిన అమరావతి ప్రాంత రైతాంగానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వారి చేసిన త్యాగం తరతరాలపాటు గుర్తుండిపోతుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి పునాది వేసి అచంచలమైన నిబద్ధత కలిగిన సీఎం చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ కలను సాకారం చేయడంలో నిరంతర మద్దతు అందించిన ప్రధాని మోదీ, ఎన్డీయే ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వపు తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల తలెత్తిన సవాళ్ల సమయంలో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు.

తమ ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రగతి, స్థిరత్వానికి అనుగుణమైన భవిష్యత్తును ఎంచుకున్నారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లోనే కాకుండా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల్లో బలమైన నూతన విశ్వాసం చిగురించింది. 'స్వర్ణ ఆంధ్ర-2047' కలను సాకారం చేయడంలో అమరావతి కీలకపాత్ర పోషిస్తుందని, అలాగే ప్రధాని మోదీ 'వికసిత్ భారత్-2047' లక్ష్యానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందని దృఢంగా విశ్వసిస్తున్నా' అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్
- చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- వైకాపా సభ్యుల వాకౌట్

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు.



2లో..

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

అబద్ధాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం

రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు

కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం

మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్

గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారధి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.



2లో..

## నేటి నుంచి భూభారతి అమలు

ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్: తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం



లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు.

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య



హైదరాబాద్:రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు.

# చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం



అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన
పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ది పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చేనేతరంగానికి ఉచిత విద్యుత్

**ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత**



అనకాపల్లి:పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. ఈరోజు(బుధవారం) ఉదయం నక్కపల్లి చేరుకున్న మంత్రికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నక్కపల్లిలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. నేతన్న జీవితాల్లో సరికొత్త వెలుగులంటూ కరపత్రాలు పంచుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా అందిస్తున్నామంటూ చేనేత కార్మికులకు తెలియజేశారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడిన హోంమంత్రి.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికురాలితో కలిసి హోంమంత్రి అనిత మగ్గం నేశారు. ఆ కార్మికురాలి వద్ద చీరను కొనుగోలు చేశారు. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి చేనేత కార్మికులకు మెరుగైన ఆదాయం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం బోదుగలం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని చెబుతున్నారు. లోకేశ్ పాదయాత్రలో వారి బాధలు గుర్తించారని చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు.

## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

**అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్**

అమరావతి: రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మొదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర–సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో ఢిల్లీకి మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఇవాళ రాత్రికి ఆయన దేశ రాజధానికి బయలుదేరనున్నారు. బిల్లుకు సహకరించిన ఎంపీలు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపనున్నారు. గురువారం నాడు రాజ్యసభలో బిల్లుపై చర్చ సమయంలో ఢిల్లీలోనే ఉండనున్నారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్



అమరావతి: చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్దాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్–బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్–బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

## మంగళ్‌హాట్ గోదాముపై దాడి

**హోటళ్లకు చచ్చిన మేకల మాంసం**

**కుళ్లిన పది టన్నుల మాంసం స్వాధీనం**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్–ఫాస్ట్, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది. ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో

వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమాకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు. కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం
కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ.40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

## అమరావతి బిల్లును స్వాగతించిన మంత్రి పొన్నం

**తెలంగాణ హామీలు అమలు చేయాలని డిమాండ్**

హైదరాబాద్: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాజధాని నిర్మాణం ద్వారా ఎపి పురోగమించాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

అమరావతి: లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు.

## నా జీవితంలో చంద్రబాబు లాంటి మనిషిని చూడలే

నెల్లూరు:నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం
వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## చంద్రబాబు కృషి వల్లనే అమరావతి సాకారం

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కృషి వల్లే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం పొందిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి సైతం ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ నేపథ్యంతో అమరావతిలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు. అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఐదేళ్లపాటు మూడు ముక్కలాట ఆడిందంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాష్ట్ర రాజధానిగా శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ
ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 14 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి ఆనం వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొలువుదీరిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ లబ్దిదారులకు నెలకు రూ.4 వేల చొప్పున నగదు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దొంగ నాటకాలను గుర్తించి.. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. లోక్‌సభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఏపీ రాజధానిగా అమరావతిని రాష్ట్ర ప్రజలంతా ఆమోదించారన్నారు. 33 వేల ఎకరాల భూములను రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. ఆనాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మేము అనుకూలమని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొల్లు రవీంద్ర తెలిపారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ చాలా ఘోరాలు, పాపాలు చేశారని వివరించారు. భూములు ఇచ్చిన రైతులు, మహిళలపై లాఠీఛార్జి చేయించారన్నారు. వారిపై అక్రమంగా కేసులు సైతం పెట్టించి జైలుకు పంపించారని చెప్పారు. చివరకు ఆ ప్రాంతంలో పరదాలు కట్టుకుని జగన్ వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాయస్థానం టూ దేవస్థానం అని మహిళలు చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఐదేళ్లలో అడుగు పని కూడా చేయకుండా జగన్.. అమరావతిని చంపేందుకు ఎన్నో కుట్రలు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అద్భుతమైన అమరావతి ఆవిష్కృతమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉండేలా కట్టుదిట్టమైన చట్టం అవుతుందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని చెప్పారు. వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలు, వారు చేసే వ్యాఖ్యలు దుర్మార్గంగా ఉన్నాయని మంత్రి రవీంద్ర తెలిపారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని అభ్యంతరాలు ఎందుకు చెప్పలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. మళ్లీ నేడు అమరావతిపై విషం చిమ్మేందుకు వైఎస్ జగన్ యత్నించారని విమర్శించారు. ఐదేళ్ల పాటు గడ్డి పీకాడా?.. ఇప్పుడు ఎలా ప్రశ్నిస్తారంటూ వైఎస్ జగన్‌పై ఆయన నిప్పులు చెరిగారు.

ఉత్తేజిత దినపత్రిక



# రేణిగుంట లో "శ్రీ కోదండరామ ఆలయంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు...

**లోకకల్యాణం కోసం జరిపిన పట్టాభిషేక ఘట్టం".**

**"స్వామివారి సేవలో మురుగేష్ దంపతులు... పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని హర్షం"..**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 1.**



రేణిగుంట పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం రాత్రి స్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం "జై శ్రీరామ్" నామస్మరణతో మారుమోగిపోయింది.

?వైభవంగా పట్టాభిషేక ఘట్టం:

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నుంచే స్వామివారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం 7:00 గంటలకు ఉత్సవ మూర్తులకు పవిత్ర జలాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, శాస్త్రోక్తంగా పట్టాభిషేక మహోత్సవాన్ని జరిపించారు. లోకకల్యాణం కోసం జరిగిన ఈ ఘట్టాన్ని చూసి భక్తులు పరవశించిపోయారు. మురుగేష్ దంపతుల ప్రత్యేక పూజలు:ఈ పట్టాభిషేక మహోత్సవంలో నిర్వాహకులు మురుగేష్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిన్న జరిగిన కల్యాణోత్సవంలోనూ వారు పాలుపంచుకుని, స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా మురుగేష్ మాట్లాడుతూ, రేణిగుంట పరిసర ప్రాంతాల్లో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఏకైక శ్రీరామ మందిరం ఇదేనని పేర్కొన్నారు. శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ కలగాలని, ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములు కావడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ:

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆలయ ధర్మకర్తల పర్యవేక్షణలో అత్యంత క్రమశిక్షణతో జరిగింది. కార్యక్రమంలో ధర్మకర్త మునిరాజా, కె.ఎస్. పురుషోత్తమన్, రాజేంద్ర, మల్లీ, పెరుమాళ్ నాడర్, ఎమ్. రామచంద్రారెడ్డి, తదితర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టాభిషేకం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ఏర్పాట్లు చేశారు. రేణిగుంటలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియడంతో ఈ పట్టాభిషేక మహోత్సవం ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.

# ఘనంగా లయోలా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు

**హాజరైన మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్ గ్రామం నందు గల లయోలా పాఠశాల యొక్క 8వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల యందు బుధవారం రోజున ఘనంగా జరిగాయి. ఈ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏడు వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న లయోలా పాఠశాల యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. గత నెలలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షలలో గెలిచి సత్తా చాటినటువంటి విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయోలా స్కూల్ ఫౌండర్ ఎర్రం గోపాల్ రెడ్డి,స్కూల్ కరస్పాండెంట్స్ మేఘనాథ్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ప్రిన్సిపల్ నాగదివ్య,హెడ్మాస్టర్ నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి రథోత్సవం.





**నందికొట్కూర్, ఏప్రిల్ :1 :(ఉత్తేజిత ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాయలసీమ జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన జాతర శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి జాతర రథోత్సవం గురువారం జరగనుంది. సుమారు నెల రోజులపాటు జరిగే ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొంటారు. నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలం మీదుగా వెళ్తున్న కర్నూలు-గుంటూరు రహదారికి 1.50 కిలోమీటర్ల దూరంలో తర్తూరు గ్రామం ఉంది. సుమారు 735 ఏళ్ల క్రితం గ్రామంలోని ఉల్చాలా వంశానికి చెందిన రాజారెడ్డికి తెలంగాణ రాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా పెబ్బేరు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రంగమ్మతో వివాహమైంది. ఏటా హోలీ పున్నమినాడు దంపతులు ఇద్దరు పుట్టినిల్లు శ్రీరంగాపురంలో జరిగే శ్రీలక్ష్మిరంగనాథస్వామి ఉత్సవాలకు వెళ్లేవారు. వేడుకల అనంతరం ఆడ బిడ్డకు పుట్టింటివారు ఒడిబియ్యం పెట్టడం ఆనవాయితీగా ఉండేది. ఆ సందర్భంగా రంగమ్మకు ఒడిబియ్యం పెట్టి పండంటి బిడ్డ పుట్టాలని ఆడబిడ్డ రూపంలో ఉన్న ఓ చెక్కబొమ్మను పెట్టేవారు. తర్తూరు వచ్చిన తర్వాత రంగమ్మ పుట్టినింటి నుంచి తెచ్చిన ఒడిబియ్యాన్ని విప్పి చూడగా అందులో ఆడరూపంలో ఉన్న బొమ్మ మగరూపంలోకి మారుతుండటంతో మెట్టినింటివారు కోడలిని మందలించేవారు. ఒడిబియ్యంలోని మగరూపంలో ఉన్న చెక్కబొమ్మను పారవేసేవారు. దీంతో వారి వంశస్తులు ఎవ్వరో ఒకరు చనిపోతుండటంతో పాటు అనారోగ్యాల బారిన పడుతుండేవారు. ఇలా మూడు, నాలుగు పర్యాయాలు జరగడంతో కోపంతో వారు చెక్కబొమ్మను పశువుల గాడిలోకి విసిరివేయటంతో రంగనాథస్వామి పూనకం వచ్చి తాను శ్రీరంగనాథస్వామినని తెలిపారు. తాను తర్తూరులోనే కొలువుంటానని, తనకు ఏటా జాతర నిర్వహిస్తే అష్టశ్వర్యాలు ప్రసాదించటంతో పాటు పాడిపంటలు వృద్ధిచెందేలా చేయటంతో పాటు వంశాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశీర్వదించాడు. అప్పటి నుంచి ఉల్ఫా వంశస్తులు స్వామివారు కొలువుదీరిన ఇంటితోపాటు 60 ఎకరాల పొలాన్ని స్వామివారికి దారాధత్తం చేసి ఏటా జాతర నిర్వహించేవారు.



**కల్యాణం శ్రీరంగాపురంలో..**

శ్రీలక్ష్మీరంగనాథునికి ఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహించి అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తున్నప్పటికీ కల్యాణం ఇక్కడ నిర్వహించకపోవటం గమనార్హం. శ్రీలక్ష్మీరంగనాథస్వామి తెలంగాణలోని శ్రీరంగాపురం నుంచి హోలీపౌర్ణమి అనంతరం నంద్యాల జిల్లాలోని తర్తూరు గ్రామానికి చేరుకుంటాడు. ఇక్కడ స్వామివారిని పెళ్లికుమారునిగా ముస్తాబు చేసి పదిరోజులపాటు పలురకాల వాహనాలపై ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. తర్తూరులో పెళ్లి కుమారుడైన స్వామివార0 నెల్లూరు జిల్లాలోని శ్రీరంగాపురం వెళ్లి అక్కడ శ్రీలక్ష్మీదేవి అమ్మవారితో కల్యాణం జరిపించుకుంటారని పూర్వీకులు పేర్కొంటున్నారు.

**ఏప్రిల్ 2,న రథోత్సవం**

కొలిచిన వారికి కొంగుబంగారమై శ్రీలక్ష్మీరంగనాథస్వామి తర్తూరు గ్రామంలో దేదీప్యమానంగా విరాజిల్లుతున్నాడు. భక్తులతోపాటు అన్నదాతలకు ఆరాధ్యదైవమై వెలుగొందుతూ పాడిపంటలు వృద్ధిచెందేలా అన్నదాతలను ఆశీర్వదిస్తున్న రంగనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు 26 గురువారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 4 శనివారం వరకు కొనసాగనున్నాయి. ఏప్రిల్న 2న స్వామి వారి రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే తర్తూరు జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరుంది. ఈ జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని నలుమూలల ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు.

**ఆర్టీసీ బస్సు సౌకర్యం..**

రాష్ట్రంలో ఎంతో పేరొందిన తర్తూరు శ్రీ లక్ష్మీరంగనాథుని జాతర గురువారం సాయంత్రం నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే జాతరలో బొమ్మల దుకాణాలు, గాజుల అంగళ్లు, కుంకుమ, కాస్మోటిక్ అంగళ్లు ఏర్పాటు చేశారు. చిన్నారుల కోసం రంగులరాట్నాలు, ఊయలలు, రైలుబండీలు సర్వం సిద్ధమయ్యాయి. జాతరలో మటన్, చికెన్ చీకులకు ఎంతో ఆదరణ ఉంటుంది. వీటి రుచిని ఆస్వాదించేందుకు వివిధ ప్రాంతాల నుంచి జాతరకు తరలివస్తారు. నందికొట్కూరు ఆర్టీసి డిపో నుంచి జాతరకు ప్రతి అరగంటకో బస్సు నడుపనున్నారు. అలాగే జూపాడుబంగ్లా, నందికొట్కూరు, మండ్లెం ప్రాంతాల నుంచి ఆటోలు అందుబాటులో ఉన్నాయి.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 1 :**



నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం చెరుకుచర్ల గ్రామం లో "ఎన్టీఆర్-భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను అందజేసిన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వారి జీవితాల్లో నిజమైన భరోసాగా నిలుస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నాం. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. అనంతరం: చెరుకుచెర్ల గ్రామంలో శ్రీ జోగులాంబ సమేత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ధ్వజ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకుని నూతనంగా ఏర్పాటు చేయబోయే ధ్వజస్తంబమునకు ధాన్యమును సమర్పించి పూజాలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య అనంతరం: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును చెరుకు చర్ల గ్రామానికి చెందిన మహమ్మద్ అఖిల్ కి 50584/- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జ్ సర్వోత్తమ్ రెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, శివరాంరెడ్డి, ఉప్పల్ దడియ వీరారెడ్డి, చౌట్కూర్ శబ్, స్వామి రెడ్డి శశి రెడ్డి, సుధాకర్ యాదవ్, దేశం సర్వోత్తమ్ రెడ్డి, షేక్ అహ్మద్, నాగరాజు, రమణయ్య, శ్రీనివాసులు, రవి, కూటమి గ్రామ మండల నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# బిజినవేముల గ్రామంలో ఎన్టీఆర్- భరోసా పింఛన్ల పంపిణీ

**: మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి సర్పంచ్ రవి యాదవ్**



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 1:**

నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణి చేసిన నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి సర్పంచ్ రవి యాదవ్. వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, నారాయణ, సురేష్, మహేంద్ర, హుసేన్ మియ్య, నాగరాజు, గోరి వెంకటేశ్వర్లు, కృష్ణ, లక్ష్మీఈశ్వర్ గౌడ్, సుబ్బారాయుడు, మౌలాలి, పెద్ద లింగన్న, సలీం, రమణయ్య, రాఘవేంద్ర, అదంభాష, చిన్నన్న, ఏసురత్నం, వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.




# ఏప్రిల్ 01 నుండి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.

**:ఏ.ఐ.సీ.సీ.టు.యుజిల్లా నాయకులు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 1:**

బుధవారం రోజు ఏ.ఐ.సీ.సీ.టు.యు కిసాన్ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర.మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి,కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లను తెచ్చింది. దీంతో కార్మికులు యాజమాన్యానికి కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉంది. సమ్మె చేయాలంటే 40 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి

యూనియన్ పెట్టుకోవాలంటే మెజారిటీ సభ్యులు కావాల పి.ఎఫ్,ఈ.ఎస్.ఐ,గ్రాట్యూటీ,సౌకర్యాలు యాజమాన్యం దయాదాక్షిణ్యాల మీద ఆధారపడతాయి

వారానికి 48 గంటలు పని12 గంటల షిఫ్ట్‌లు ఈ దుర్మార్గపు కోడ్‌లను మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో అమలు చేస్తోంది. కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీ.పీ.ఐ (యమ్. యల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు,టి.నరసింహులు,లింగాల.శ్రీనివాసులు,వేల్పుల.ఏసన్నతదితరులు పాల్గొన్నారు.



# సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం....

**పెన్షనర్ల ముఖాల్లో చిరునవ్వు.. రేణిగుంటలో నాయకుల ప్రత్యేక చొరవ!"..**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 1.**

తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులకు పింఛన్లు అందజేయాలనే లక్ష్యంతో అధికారులు, నాయకులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్ప నాదం , ముస్లిం మైనార్టీ నాయకుడు నవాబు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఈ ప్రక్రియను వేగవంతంగా చేపట్టారు. వీరితో పాటు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు సమన్వయంతో ఉదయం నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛను నగదును అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెన్షన్ భరోసా పథకం కింద ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛను అందుతుండటం పట్ల గ్రామస్థులు విశేష స్పందన కనబరిచారు.

?ఈ కార్యక్రమంలో యువ నాయకులు విద్యాసాగర్, అఫ్రోజ్, ఎలుమలై రెడ్డి. తదితరులు పాల్గొని పంపిణీ ప్రక్రియలో చురుగ్గా వ్యవహరించారు. సకాలంలో పింఛను డబ్బులు చేతికి అందడం వల్ల తమ అవసరాలకు ఎంతో ఆసరాగా ఉందని, లబ్ధిదారులు ముఖాల్లో ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకుల చొరవతో సిబ్బంది అంతా కలిసి పట్టణంలో ఎక్కడా జాప్యం లేకుండా పంపిణీ పూర్తి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తెల్లవారుజాము నుంచే నాయకులు స్వయంగా పంపిణీలో పాల్గొనడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# జేపీసీ కార్యవర్గ ఎన్నికల్లో 8 మంది ఈసీ నెంబర్లు ఏకగ్రీవం



**: ఏపీ జె సి చైర్మన్ ఏ రాముడు ఆధ్వర్యంలో**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్1:**

నందికొట్కూర్ తాలూకా జేఏసీ కార్యవర్గ ఎన్నికలు 01.04.2026న జరిగాయి. ఏ రాముడు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో ఏపీ జేఏసీ చైర్మన్‌గా ఏ రాముడు,( ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు) వైస్ చైర్మన్‌లుగా ముర్తుజావలి,(యూ టీ ఫ్ ) స్వామినాథం,(ఏపీ టీ ఫ్ )జనార్ధన్‌లు,(ఏపీ స్ ర్ టీ సి )సెక్రటరీగా న్.సత్యనారాయణ, (కార్యదర్శి ఏపీఎన్జీవోస్) జాయింట్ సెక్రెటరీగా ఎస్ ఆంజనేయులు, (డి ఫ్ టీ ) ఈశ్వరయ్య (పెన్షనర్స్ అధ్యక్షులు)ట్రెజరర్‌గా ప్రత్యూష, 8 మంది ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా ఏపీ ఎన్జీవో సహాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఏపీ ఎన్జీవోస్ సహా అధ్యక్షులు రాజశేఖర్ కార్యవర్గ సభ్యులు చెంచన్న రవికుమార్ వరలక్ష్మి వెంకట లతా శ్రీనివాసులు సుభాషిని ప్రవీణ్ కుమార్ వీరితోపాటు ఉపాధ్యాయ సంఘాలు పెన్షనర్స్ పాల్గొన్నారు.

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మలకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా



కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా

తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# హార్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

**ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్ ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్**





టెహ్రాన్: చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హార్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హార్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హార్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం

## తడిసి ముద్దయిన వరి, పసుపు పంటలు



నిజామాబాద్: జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలుస్తోంది. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా తడిసి ముద్దవ్వడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కోటగిరి, పోతంగల్, బోధన్, ఎడపల్లి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి నేల వాలింది. జుక్కల్, బిచ్కుంద నిజాంసాగర్ మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అకాల వానలు పసుపు రైతులను ఇబ్బందికి గురిచేసింది. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులకు నష్టం వాటిల్లింది. ఒకట్రెండు రోజుల్లో పసుపును అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా పసుపు కుప్పలు వరద నీళ్లలో మునిగిపోయాయి. ఇదిలావుంటే ఇంకా కొన్నిచోట్ల పంటలు కోతకు రాలేదు. విద్యుత్ సరఫరా సరిగా ఉండడం లేదని పలువురు రైతులు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. ఒకవైపు రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పగటిపూట లో వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు ముదిరిన తరుణంలో నిరంతర కరెంట్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. గతంలో సుమారు 18 గంటల వరకు త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేసే వారు. అయితే, ఇప్పుడది 12 గంటల నుంచి 16 గంటల్లోపే పరిమితం కావడం, మరోవైపు సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండడం సాగుకు ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ ఇస్తుండడంతో నిద్ర కరువవుతున్నదని చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

**ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు**

హైదరాబాద్: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి



సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్‌ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్‌ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

ఒంటిమిట్ట: ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో





తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

# న్యూఇయర్‌కు ముందు ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




ఈ ఏడాది చాలా వరకు ఐటీ కంపెనీలు తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇలా చాలా కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా వాయిదా వేశాయి. అయితే ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫీ.. కీలక ప్రకటన చేసింది. ఉద్యోగుల్లో చాలా మంది లెటర్స్ పంపించింది. కొత్త సంవత్సరానికి ముందు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. చాలా ఐటీ కంపెనీలు జీతాల పెంపును ఏప్రిల్– జూన్ త్రైమాసికంలో చేపట్టాల్సి ఉండగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశీయ అగ్రగామి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రమే ఉద్యోగులకు వేతనాల పెంపు అమలు చేసింది. మిగతా సంస్థలు ఇన్ఫోసిస్, టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా ఏవీ ఉద్యోగులకు జీతాలు పెంచలేదు. ఇదే సమయంలో కొన్నేమో పూర్తిగా ఈ ఆర్థిక త్రైమాసికానికి నిలిపివేశాయి. ఇంకొన్ని నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామని ప్రకటించాయి.

ఇదే క్రమంలో జీతాల పెంపుపై 5 నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ఇన్ఫోసిస్ సంస్థ ఇప్పుడు జీతాల పెంపుపై ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. వేతనాల పెంపు చేపడుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన జీతాలు నవంబర్ 1 నుంచే అమలవుతాయని వెల్లడించింది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులకు సదరు శాలరీ రివిజన్ లెటర్స్ అందించింది.

అయితే వేతనాల పెంపు ఉద్యోగులు అందరికీ వర్తించదని స్పష్టం చేసింది ఇన్ఫీ. 2021 అక్టోబర్ తర్వాత జూనియర్ స్థాయిలో సంస్థలో చేరిన ఉద్యోగులకు, ఇంకా 2021 అక్టోబర్ తర్వాత చేరిన మేనేజర్ స్థాయి సిబ్బందికి వేతనాల పెంపు లిస్ట్‌లో చోటు దక్కలేదు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటిదాకా 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం ఉండగా.. ఈ పెంపు సుమారు 7 శాతం నుంచి 10 శాతం మధ్యలో ఉంటుందని సమాచారం.

సాధారణంగా ఐటీ కంపెనీలు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనే వేతనాల పెంపు అమలు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచే పెరిగిన వేతనాలు అమల్లోకి రావాలి. టీసీఎస్ మినహా అన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం వాయిదా వేయడం గమనార్హం. విప్రోలో.. ఎక్కువ జీతాలు తీసుకుంటున్న వారికి కాకుండా.. పనితీరు బాగుండి.. తక్కువ జీతం తీసుకుంటున్న వారికి వేతనాల పెంపు ఉంటుందని రిపోర్టులు హైలైట్ చేశాయి.

రెండు సార్లు జీతాల పెంపును వాయిదా వేసిన టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ కూడా ఈ సంవత్సరం.. భారత్, శ్రీలంకల్లోని తమ ఉద్యోగులు అందరికీ వేతనాల పెంపు ఉండదని.. కీలక విభాగాల్లోని ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది.

# విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం!

దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని క్రమంగా విస్తరించుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని రంగాల్లో తన సత్తా చాటుతున్న అదానీ కొంత కాలంగా మీడియా వ్యాపారాలపైనా దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు ప్రముఖ న్యూస్ ఏజెన్సీలో సగానికిపైగా వాటా కొనుగోలు చేయడం విశేషం. అయితే ఈ డీల్ ఎంత మొత్తానికి జరిగిందో స్పష్టత లేదు. ఆసియాలో రెండో అత్యంత కుబేరుడు, అదానీ గ్రూప్ ఛైర్మన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.. తన మీడియా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ఇప్పుడు న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల్ని కొనుగోలు చేశారు. ఈ డీల్ విలువ ఎంత మొత్తం అనేది స్పష్టత లేదు. అదానీ గ్రూప్‌కు చెందిన మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటా కొనుగోలు చేసినట్లు అదానీ గ్రూప్.. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. గత సంవత్సరం మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే



క్వింటిలియన్ బిజినెస్ మీడియా కొనుగోలుతో మీడియా రంగంలోకి అడుగుపెట్టిన గౌతమ్ అదానీ.. అదే సంవత్సరం డిసెంబర్‌లో 65 శాతం వాటా దక్కించుకున్నారు. ఇప్పుడు ఐఏఎన్ ఎస్ న్యూస్ ఏజెన్సీలో కూడా మెజార్టీ వాటా కొనుగోలు చేయడం విశేషం. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 11.86 కోట్లు. దీంతో లాభాల్లోని సంస్థనే అదానీ కొనుగోలు చేసినట్లయింది. ఏకంగా 50 శాతానికిపైగా వాటా కొనడం విశేషం. తాజా కొనుగోలుతో ఐఏఎన్ఎస్ కార్యకలాపాలు సహా మేనేజ్‌మెంట్ వ్యవహారాల్ని ఇక మీదట చూస్తుంది. ఇంకా.. ఐఏఎన్ఎస్‌తో డైరెక్టర్లను నియమించే హక్కులు కూడా దఖలు పడినట్లు సదరు కంపెనీ పేర్కొంది. విస్తరిస్తున్న అదానీ సామ్రాజ్యం.. గౌతమ్ అదానీ 1988 సంవత్సరంలో ఒక సాధారణ సరకుల వ్యాపారిగా జీవితం ప్రారంభించారు. తర్వాత 13 ఓడరేవుల్ని, 8 విమానాశ్రయాల్ని తమ అధీనంలోకి తీసుకొని.. భారత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని అతిపెద్ద ప్రైవేట్ వ్యాపారవేత్తలా నిలిచారు. ఇంకా ఆయన కోల్, డేటా సెంటర్స్, ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ సహా రాగి ఉత్పత్తి, సిమెంట్ రంగాల్లోకి కూడా తమ బిజినెస్‌ను విస్తరించారు. ఇంతేకాదు త్వరలో ప్రైవేట్ నెట్‌వర్క్ ను ఏర్పాటు చేసేందుకు 5టెలికాం స్పెక్ట్రమ్‌ను కూడా కొనుగోలు చేశారు. ఈ విధంగా అదానీ అంచెలంచెలుగా తన వ్యాపార సామ్రాజ్యం విస్తరి స్తూనే ఉన్నారు. అదానీ ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్–20లో ఉన్నారు. ఆసియాలో ముకేశ్ అంబానీ తర్వాత రెండో స్థానంలో నిలి చారు. ఇటీవల అదానీ స్టాక్స్ పుంజుకుంటున్న తరుణంలో ఈయన నంబర్‌వన్‌కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# ఐఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్..

మొన్నటికి మొన్న శాంసంగ్ యూజర్లకు కేంద్రం అలర్ట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దిగ్గజ మొబైల్ బ్రాండ్.. యాపిల్ వినియోగదారులు కూడా తమ ఫోన్లు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సెర్ట్–ఇన్ హెచ్చరించింది. యాపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు తెలిపింది.

అయితే మీకో హెచ్చరిక. కేంద్రం ఇప్పుడు ఐఫోన్ వినియోగదారులు సహా యాపిల్ ఉత్పత్తులు అన్నింటికీ కేంద్ర ప్రభుత్వం తాజాగా హై–రిస్క్ అలర్ట్ ఇచ్చింది. కొద్దిరోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. యాపిల్ సంస్థకు చెందిన చాలా ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు గుర్తించామని కేంద్రప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ (కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. దీనితో యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించింది. యూజర్స్ వెంటనే.. తమ ఉత్పత్తుల్ని లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

ఐఫోన్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్, యాపిల్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్లలో ఈ భద్రతా పరమైన లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్–ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'యాపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీని వల్ల హ్యాకర్స్.. యాపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితుల్ని అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రమాదముంది.' అని తెలిపింది. ఈ లోపాల్ని హ్యాకర్స్ గుర్తించి చొరబడితే వాళ్లు సెక్యూరిటీ పరిమితుల్ని బైపాస్ చేయగలరని.. ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారం దొంగలించగలరని సెర్ట్ ఇన్ పేర్కొంది.




ఐప్యాడ్ 17.2 కంటే ముందు వర్షన్లు, ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ సొనోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, యాపిల్ టీవీ 17.2, యాపిల్ వాచ్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్–ఇన్ వెల్లడించింది. కాగా.. యాపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలో కూడా పలుమార్లు ఇలాంటి అలర్ట్స్ జారీ చేసింది. ఇక 2 రోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆండ్రాయిడ్ 11,12,13,14తో పనిచేసే శాంసంగ్ ఫోన్లలో భద్రతా పర లోపం ఉందని.. దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్స్ దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. అందుకే యూజర్లు ఫోన్ సెట్టింగ్స్‌లోని ఎబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్– ఇన్ సూచించింది.

# ఇక వెయిటింగ్ లిస్టే ఉండదు..

భారతీయ రైల్వే సరికొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. వారికి తగినట్లుగా రైళ్లను అందుబాటులో ఉంచేందుకు సిద్ధమైంది. దీంతో ఇకపై రైల్వే టికెట్ బుక్ చేసిన సమయంలో వెయిటింగ్ లిస్టే లేకుండా చూసేందుకు యోచిస్తోంది. దీంట్లో భాగంగా ఇండియన్ రైల్వేస్ రానున్న 15 సంవత్సరాలలో ఏకంగా రూ. లక్ష కోట్ల విలువైన రైళ్లు కొనుగోలు చేయనుంది. వెయిటింగ్ లిస్టే లేకుండా చేసేందుకు ఇండియన్ రైల్వేస్.. సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని కోసం రానున్న 15 సంవత్సరాల్లో సుమారు రూ. లక్ష కోట్లు విలువచేసే కొత్త రైళ్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒక జాతీయ వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి పాత రైళ్ల స్థానంలోనే సుమారు 7 నుంచి 8 వేల కొత్త రైళ్లు కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలోనే వీటి కోసం టెండర్లు ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గినట్లుగానే ట్రైన్లను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది రైల్వే శాఖ. దీంట్లో భాగంగా ట్రైన్ల సంఖ్యను పెంచనుంది. దీనితో పాటు ట్రాక్స్, భద్రతాపరమైన టెక్నాలజీని కూడా మెరుగుపరచనుంది. ప్రస్తుతం రైల్వే శాఖ రోజుకు 10,754 ట్రిప్స్ నిర్వహిస్తోంది. వెయిటింగ్ లిస్ట్ తగ్గించేందుకే అదనంగా మరొక 3 వేల ట్రిప్స్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొవిడ్–19 ముందటి పరిస్థితితో పోలిస్తే... రైల్వే 568 ట్రిప్పుల్ని అదనంగా నిర్వహిస్తుండటం విశేషం. దీనివల్ల ఏటా 700 కోట్లమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుతున్నారని చెప్పొచ్చు. 2030 కల్లా ఈ సంఖ్య 2030 కల్లా 1000 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తుంది రైల్వే శాఖ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు రూ. 2.4 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించగా దీంట్లో 70 శాతం వరకు నిధుల్ని వినియోగించినట్లు తెలిపారు అశ్వినీ వైష్ణవ్. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి దేశవ్యాప్తంగా 5 నుంచి 6వేల కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్స్ నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2022–23లో రోజుకు 14కిలోమీటర్ల మేర ట్రాక్స్ నిర్మించగా.. ఈ సంవత్సరం సగటున రోజుకు 16 కిలోమీటర్ల మేర కొత్త ట్రాకుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.

# పర్యాటకులకు మాస్కులు తప్పనిసరి..



.ప్రపంచానికి ప్రాణ భయాన్ని చూపించిన కరోనా వైరస్ మరోసారి విజృంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తిగా తగ్గిపోయిందని భావిస్తున్న కొవిడ్ మహమ్మారి మరోసారి బుసలు కొడుతోంది. క్రిస్మస్ పండుగ, ఆ తర్వాత న్యూ ఇయర్ వేడుకలు జరగనున్న నేపథ్యంలో.. కరోనా కేసుల్లో పెరుగుదల కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మళ్లీ కరోనా మహమ్మారి తన విశ్వ రూపం చూపిస్తుందా అని ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. 2019 లో వెలుగు చూసిన కొవిడ్ మహమ్మారి మానవాళిని మొత్తం 2 ఏళ్ల పాటు వణికించింది. కరోనా వైరస్ సోకి జనం పిట్టల్లా రాలిపోవడం, శ్వాస కోస సమస్యలతో బాధపడుతుండటం వంటి భయానక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం కొవిడ్ పూర్తిగా అంతం అయిందని సంతోషించేలోపే మరోసారి ప్రపంచంపై పడగ విప్పేందుకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త కేసులు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. న్యూ ఇయర్ రానున్న నేపథ్యంలో ఆ దేశంలోకి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటితోపాటు ఎయిర్‌పోర్టుల్లో థర్మల్ స్కానర్లు కూడా ఏర్పాటు చేసింది.

మాస్కులను తప్పనిసరి చేస్తూ సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ఎయిర్‌పోర్టులకు వచ్చే ప్రయాణికులు ఖచ్చితంగా మాస్క్‌ను ధరించాలనే మళ్లీ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. దీంతోపాటు ప్రయాణికుల శరీర ఉష్ణోగ్రత కొలిచేందుకు థర్మల్ స్కానర్‌లను కూడా మళ్లీ ఏర్పాటు చేసింది. కరోనా వైరస్‌కు సంబంధించిన కొత్త వేరియంట్ల కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతుండటంతో సింగపూర్ ప్రభుత్వం మళ్లీ ఈ నిబంధనలను తీసుకువచ్చింది. ఫ్లూ, న్యుమోనియా, ఇతర శ్వాస సంబంధిత వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రజల్లో రోగ నిరోధక శక్తి తగ్గడంతో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తూ.. చాలామందిని కలుస్తుంటారని.. దీని వల్ల వైరస్ వ్యాప్తి ఎక్కువయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే ముందు జాగ్రత్త చర్యలుగా ఈ కొవిడ్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు చెప్పింది. అయితే సింగపూర్ కంటే ముందే ఇండోనేసియా ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలను మొదలు పెట్టింది. కొవిడ్ కేసులు పెరుగుతున్న దేశాలకు వెళ్లొద్దని ఇండోనేసియా పౌరులకు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకోవాలని.. మాస్కులు ధరించి.. ఇతర కొవిడ్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరింది. దక్షిణాసియాలోని వివిధ దేశాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలు, ఆంక్షలు తీసుకువస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన నిబంధనలను పునరుద్ధరించాలని చూస్తోందని.. సింగపూర్ డిప్యూటీ ప్రధాని లారెన్స్ వాంగ్ ఇటీవల తన ఫేస్‌బుక్ ఖాతాలో పేర్కొనడంతో సింగపూర్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు ప్రారంభమయ్యాయి.

# ఆగంతకుడు బెదిరింపులు

పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని, గతంలో సైరస్ మిస్త్రీకి రోడ్డు ప్రమాదం జరిగినట్టే ఆయనకు కూడా జరుగుతుందని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను పెంచి, ఆ ఫోన్ కాల్ కోసం దర్యాప్తు చేపట్టడంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు రోజుల కిందట ఇంటి నుంచి తప్పిపోయిన పుణే యువకుడే ఈ ఫోన్ చేసినట్టు తేలింది. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఇటీవల ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి.. రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని హెచ్చరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆయనకు భద్రతను పెంచాలని.. లేదంటే సైరస్ మిస్త్రీకి పట్టిన గతే పడుతుందని బెదిరించినట్టు పేర్కొన్నాయి. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రతన్ టాటాకు భద్రతను పెంచి, కొన్నిచోట్ల తనిఖీలు కూడా చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అదే సమయంలో కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు. కర్ణాటక నుంచి ఆ ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించారు. అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పుణెకు చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అతడు, కొద్ది రోజుల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయిన అతడు. కర్ణాటకలో ఉన్నట్టు తేలింది. అక్కడ నుంచి ముంబయి పోలీసులకు ఫోన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. యువకుడు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించాయి. అతడ్ని పుణే పోలీసులకు అప్పగించారు. ఐదు రోజుల కిందటే అతడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ గతేడాది సెప్టెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి ముంబయికి రోడ్డు మార్గంలో వెళుతుండగా ఆయన వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మిస్త్రీతో పాటు కారులో ఉన్న మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయారు.

తమ డిమాండ్లను నెరవేర్చుకోడానికి, తమ అనుచరులను విడిపించుకోడానికి తీవ్రవాదులు విమానలను హైజాక్ చేసిన ఘటనలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఓడలు, వాణిజ్య నౌకలను కూడా హైజాక్ చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా, యూరప్ ఖండంలోని ఓ ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌక అరేబియాన్ సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ వచ్చింది

సోమాలియా తీరం మీదుగా వెళ్తోన్న మాల్టా నౌక గురువారం రాత్రి హైజాక్‌కు గురైనట్టు మెసేజ్ యుద్ధ నౌక, ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపిన నౌకాదళం




వాణిజ్య నౌకను భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది' అని ప్రకటనలో పేర్కొంది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారని, దానిపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయంగా భారత

# అరేబియా సముద్రంలో నౌక హైజాక్.. రంగంలోకి దిగిన భారత నౌకాదళం

ఆరేబియా సముద్రంలో ఓ వాణిజ్య నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళం అప్రమత్తమైంది. ఐరోపా దేశం మాల్టాకు చెందిన ఎంవీ రుయెన్ వాణిజ్య నౌక... సోమాలియా తీరం మీదుగా వెళ్తుండగా హైజాక్‌కు గురయ్యింది. సముద్రపు దొంగలు చొరబడి నౌకను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో నేవీ అప్రమత్తమైంది. మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దింపింపినట్టు నేవీ శనివారం అధికారిక ప్రకటన వెల్లడించింది. 'డిసెంబరు 14న రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది.. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది' అని నేవీ తెలిపింది. 'భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి, అంతర్జాతీయ భాగస్వాములు, స్నేహపూర్వక దేశాలతో పాటు నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, శనివారం తెల్లవారుజామున రుయెన్ నౌకను భారత యుద్ధనౌక విజయవతంగా అడ్డగించినట్లు నేవీ పేర్కొంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, నిశితంగా గమనిస్తున్నామని చెప్పింది. కాగా, 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నేవీ హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది. కాగా, గత నెలలో టర్కీ నుంచి భారత్‌కు వస్తున్న ఇజ్రాయేల్ నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటు దారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. ఇజ్రాయేల్‌లో అత్యంత సంపన్నుడైన అబ్రహాం రామి ఉంగర్‌కు చెందిన రే కార్ క్యారియర్స్ సంస్థ పేరుతో ఉన్న ఈ నౌకను బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలో జపాన్ నిర్వహిస్తోంది. గాజాపై ఇజ్రాయేల్ దళాల దాడులను వ్యతిరేకిస్తూ హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటు దారులు ఈ చర్యకు పాల్పడ్డారు.

# ఆరుసార్లు డెలివరీ.. అవాక్కైన కస్టమర్!

ఇంటిలో సరుకులు అయిపోవడంతో ఓ వ్యక్తి.. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీలో ఆర్డర్ చేశాడు. తనకు అవసరమైన సామాన్లు ఎంపిక చేసి.. పేమెంట్ చేశాడు. తన ఖాతా నుంచి డబ్బులు డెబిట్ అయినా... ఆర్డర్ మాత్రం పెండింగ్ చూపింది. దీంతో మరోసారి ప్రయత్నించాడు. అప్పుడు కూడా అలాగే జరిగింది. చివరకు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో వేరే యాప్‌లో ఆర్డర్ చేసుకుని సరుకులు తెప్పించుకున్నాడు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఓ వ్యక్తికి విచిత్రమైన అనుభవం ఎదురయ్యింది. తాను ఆర్డర్ చేసిన వస్తువు ఆరుసార్లు డెలివరీ అయ్యింది. ఒకరి తర్వాత ఒకరు ఆరుగురు తన తలుపుతట్టడంతో అతడు షాకయ్యాడు. తనకు ఎదురైన ఈ అనుభవాన్ని కస్టమర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నాడు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన ప్రణయ్ లోయ అనే వ్యక్తి ఇంట్లో సరకుల కోసం స్విగ్గీ యాప్‌లో ఆర్డర్ పెట్టారు. ఆన్‌లైన్‌లో నగదును చెల్లించినప్పటికీ ఆర్డర్ స్టేటస్‌లో మాత్రం 'క్యాన్సిల్' అని చూపించింది. మరోసారి ఆర్డర్ పెట్టినా అలాగే జరిగింది. దీంతో కొన్ని వస్తువులను మాత్రమే ఆర్డర్ చేసి.. క్యాష్ ఆన్ డెలివరీ అని పెట్టినా ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన ప్రణయ్.. మరో యాప్‌లో ప్రయత్నించాడు. జెప్టో యాప్‌లో తనకు అవసరమైన సరకులను ఆయన ఆర్డర్ పెట్టుకున్నారు. అయితే, కాసేపటికి ప్రణయ్ ఫోన్‌కు వరుసగా కాల్స్ రాక మొదలయ్యింది. తలుపు తెరిస్తే ఆయన గుమ్మం ముందు ఒకరి తర్వాత మరొకరు ఆరుగురు స్విగ్గీ డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చారు. మొత్తం 20 లీటర్ల పాలు, 6 కిలోల దోశల పిండి, ఆరు ప్యాకెట్ల పైనాపిల్ సహా ఇతర సరుకులు ఆయన చేతిలో పెట్టారు. యాప్‌లో సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగినట్లు తెలుస్తోంది. 'వీటిని నేనేం చేసుకొను?' అంటూ 'ఎక్స్' ద్వారా తన అనుభవాన్ని ప్రణయ్ పోస్ట్ చేశారు. 'పేదలకు పంచిపెట్టండి' అంటూ ఓ నెటిజన్ సూచించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం ట్విట్టర్‌లో వైరల్ అవుతోంది. వేలాదిగా వ్యూస్, వందలాదిగా కామెంట్లు వచ్చాయి. దీనిపై స్విగ్గీ స్పందిస్తూ.. అంతరాయానికి చింతిస్తున్నామని పేర్కొంది. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, దయచేసి మీ ఆర్డర్ ఐడీని మాకు పంపితే వెంటనే పరిశీలిస్తామని తెలిపింది.



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?











స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.

హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..











శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురువుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే











మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందిని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.

హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.

మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# క్రిస్మస్‌కి ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.





కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోడాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.




గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు. వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు.



ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..













మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌నే అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..




మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.









మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి.. దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.





# వెల్ నోన్ భామలు పెళ్లాడేదెప్పుడు?

వివాహం విషయంలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారివి. పెళ్లి చేసుకోవాలా? సింగిల్ లైఫ్ నే లీడ్ చేయాలా? అన్నది వారి ఇష్టాల మీదనే ఆధారపడి ఉంటుంది. సింగిల్ లైఫ్ నే లీడ్ చేయాలా? అన్నది వారి ఇష్టాల మీదనే ఆధారపడి ఉంటుంది. కానీ ప్రతీ ఒక్కరి జీవితంలో పెళ్లి ఎప్పుడు అనే టాపిక్ సహజంగా తలెత్తుతుంది. హీరో అయినా? హీరోయిన్ అయినా? ఈ ప్రశ్న ఎదురవ్వక తప్పదు. అలాంటి కొంత మంది వెల్ నోన్ భామలు కొందరున్నారు. వారింకా సింగిల్ లైఫ్ నే లీడ్ చేస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే తమన్నా భాటియా, అనుష్క శెట్టి, త్రిష కృష్ణన్, అంజలి , పూజా హెగ్డే టాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయ్యారో చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం వారి తెలుగు లోయాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారా? లేదా? అన్నది పక్కన బెడితే నిత్యం నెట్టింట మాత్రం వారి పెళ్లి టాపిక్ తెరపైకి వస్తూనే ఉంటుంది. ఈ భామలంతా దశాబ్దన్నర కాలంగా తమ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే వీరిలో చాలామంది ఇప్పటికే 35 ఏళ్ల వయసు దాటినప్పటికీ ఇంకా ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టలేదు. త్రిష అనుష్క శెట్టి తెలుగు, తమిళ చిత్రసీమలో దశాబ్దాలుగా అగ్ర తారలుగా కొనసాగుతున్నారు. కెరీర్ పరంగా ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. అనుష్క -బాహుబలి- సిని మాతోప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. త్రిష తన గ్లామర్ , నటనతో ఇప్పటికీ యువ కథానాయికలకు గట్టి పోటీగా నిలుస్తుంది. ఈ క్రమంలో వారు ఎంచుకున్న వృత్తిపరమైన లక్ష్యాల కోసం చాలా కాలం పాటు వివాహాన్ని వాయిదా వేసారు. త్రిష కు ఓ బిజినెస్ మ్యాన్ తో నిశ్చితార్థం జరిగి మరీ క్యాన్సిల్ అయింది. ూశ్రీంశీ =ముఃు - పైడిపల్లి రూటే వేరు అప్పటి నుంచి పెళ్లి అనే టాపిక్ అమ్మడి వద్ద రావడం లేదు. వచ్చినా పెళ్లి తప్పకుండా చేసుకుంటాననే సమాధానమే వస్తుంది. అనుష్క విషయంలో అదే సన్నివేశం. ఇద్దరికీ ఇప్పటికే 40 లు దాటేసాయి. అనుష్క వయసు 44 కాగా, త్రిష వయసు 42 ఏళ్లు. తమన్నా విషయానికి వస్తే ప్రస్తుతం కెరీర్ పరంగా చాలా బిజీగా ఉంది. ఇంకొన్నేళ్ల పాటు అవకాశాల పరంగా ఎలాంటి ఢోకా లేదు. తెలుగులో అవకాశాలు తగ్గితే హిందీలో అక్కడా తగ్గితే తమిళ్ అంటూ ఏదో భాషలో పని చేస్తూనే ఉంది. అలాగే వ్యక్తిగత జీవితం గురించి పంచుకోవడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ఇటీవల కాలంలో తమన్నా బంధాల గురించి బహిరంగంగానే మాట్లాడుతోంది కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సాధారణమని పరోక్షంగా చెబుతుంటుంది. ఈ బ్యూటీ వయసు 36 ఏళ్లు. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో కొన్నాళ్లు డేటింగ్ చేసింది. కానీ పెళ్లి వరకూ ఆ బంధాన్ని తీసు కెళ్లలేకపోయింది. అలాగే తెలుగు నటి అంజలి తమిళ సినిమాలతో బిజీగా ఉంది. ఈ బ్యూటీకి వయసు 40 సమీపిస్తోంది. ప్రస్తుతం 39 లో ఉంది. ఇంకా పెళ్లి అనే మాట అమ్మడి నోట రావడం లేదు. ప్రేమ వ్యవహారాల్లో అమ్మడి పేరు వినిపించింది చాలా అరుదు. హేమా మరి పెళ్లికి వ్యతిరేకమా? అంటే అలాంటిది లేదని సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేసుకుంటానేనే బధులిస్తుంది. మరో హీరోయిన్ ముంబై బ్యూటీ పూజాహెగ్డే వయసు 35 ఏళ్లు. ఈ బ్యూటీ నోట ఇంకా పెళ్లి అనే మాట రావడం లేదు. కెరీర్ ఆరంభంలో ఓ బాలీవుడ్ స్టార్ తో డేటింగ్ చేసిందనే వార్తలొచ్చాయి. ఆ తర్వాత తెలుగు సినిమాలతో బిజీ అవ్వడంతో మళ్లీ అలాంటి కథనాలు ఛాన్స్ ఇవ్వలేదు.

# చిరుతో మరోమారు బాబీ సినిమా



మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.

# ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని





శివాజీ, లయ, రోహన్ నటించిన తాజా చిత్రం సాంప్రదా యిని సుప్పిని సుద్దపూసని. మార్చిలో థియేటర్‌లో విడుదలై నవ్వులు పంచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేం దుకు సిద్ధమైంది. ఏప్రిల్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ నవ్వులు పూయించారు. శ్రీరామ్ (శివాజీ) నిజాయతీపరుడైన పంచాయతీ కార్యదర్శి. కొత్తకోట సమీపంలోని హార్స్‌లీహిల్స్‌లో భార్య ఉత్తర (లయ), కొడుకు బిట్టు అలియాస్ నితిన్ (రోహన్)తో కలిసి జీవిస్తుంటాడు. ఓ దీపావళి రోజున వాళ్ల ఇంటికి ఆ ఊరి ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) వస్తాడు. అతనికి ఆడవాళ్ల పిచ్చి. అప్పటికే శ్రీరామ్‌తో ఓసారి గొడవ జరుగుతుంది.

దీంతో అతనిపై పగ పెంచుకున్న విక్రమ్.. ఇంట్లో తను లేదని తెలిసి ఉత్తరపై అఘాయిత్యానికి ప్రయత్నిసాడు. కట్ చేస్తే.. అనూహ్యంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్య కేసు నుంచి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు శ్రీరామ్ ఏం చేశాడు? రూ.కోటి డబ్బుతో ఉన్న తన గిఫ్ట్ బ్యాగ్ ఎత్తుకెళ్లారంటూ స్థానిక ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట పడటానికి కారణమేంటి? ఈ మొత్తం కథకు కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్)కు ఉన్న సంబంధం ఏంటి? అన్నది చిత్ర కథ.

# ప్రకాశ్‌రాజ్‌కు మాతృవియోగం సంతాపం ప్రకటించిన పవన్



విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) సోమవారం ఉదయం బెంగళూరులోని స్వగృహంలో కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లితో ఎంతో ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రకాశ్ రాజ్, షూటింగ్‌లతో బిజీగా ఉన్నప్పటికీ తరచూ ఆమెను పరామర్శించేవారు. మరణవార్త తెలియగానే వెంటనే బెంగళూరుకు చేరుకున్న ఆయన, కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియల ఏర్పాట్లలో పాల్గొన్నారు. ఈ విషాద ఘటనపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 'ప్రకాశ్ రాజ్ గారి మాతృమూర్తి సువర్ణలత గారి మరణ వార్త తెలిసి తీవ్రంగా విచారించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఈ దుఃఖ సమయంలో ప్రకాశ్ రాజ్ గారికి , వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు. ప్రకాశ్ రాజ్ కుటుంబం ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనాలని సినీ వర్గాలు, అభిమానులు కోరుకుంటున్నారు.




# సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్. మరి నితిన్‌కు ఈ సినిమానైనా కలిసొస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

# రూ.1,365 కోట్లు సాధించిన 'ధురంధర్ 2'..

## దురంధర్ చూసి పాఠాలు నేర్చుకోవాలన్న ఆర్జీవి

రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కిన దురంధర-2 చిత్రం తొలిరోజు నుంచే వసూళ్ల సునామీ



సృష్టిస్తోంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,365 కోట్లు తన ఖాతాలో వేసుకుంది. దీంతో మొదటిభాగం ఆల్‌టైమ్ కలెక్షన్ల రూ.1,307 కోట్లును ఈ సీక్వెల్ కేవలం 11 రోజుల్లోనే దాటేసింది. ఇకపోతే ఉలవురు ప్రముఖులు ఈ చిత్రాన్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిత్య ధర్ తెరకెక్కించిన తాజా చిత్రం 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనంపై స్పందిస్తూ.. చిత్ర పరిశ్రమలోని ప్రముఖుల మౌనాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సినిమా సాధించిన విజయం ఒక 'అణుబాంబు' లాంటిదని ఆయన అన్నారు. ఆదిత్య ధర్ చిత్ర పరిశ్రమ కింద ఒక అణుబాంబును పేల్చారు. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. మిగిలిన చిత్ర పరిశ్రమ అంతా మౌనం పాటిస్తోంది. 'ధురంధర్ 2' పేలుడు ధాటికి అందరూ అంతరిక్షంలోకి వెళ్లారేమో.. అందుకే వారి చప్పట్లు ఇక్కడికి వినిపించడం లేదు. బహుశా వారంతా ఇది కేవలం ప్రచారమే అని, త్వరలోనే తగ్గిపోతుందని తమలో తాము గుసగుసలాడుకుంటున్నారేమో. అలా అనుకుంటూ మళ్లీ పాత కాలపు మూస సినిమాలను తీయాలని చూస్తున్నారు. లేదా ఈ సినిమా అద్భుతమైన విజయాన్ని చూసి, తాము తీస్తున్న సినిమాలు దీని ముందు నిలవలేవని అనుకొని మౌనంగా ఉంటున్నారేమో అంటూ వ్యాఖ్యానించారు. కళ్ళెదుట డైనోసార్ లాంటి సినిమా నిలబడి నిప్పులు కురిపిస్తుంటే, దాని బాక్సాఫీస్ గర్జనతో భూమి కంపిస్తుంటే.. కళ్లు మూసుకోవడం సరైన పద్ధతి కాదు. నా సహచరులందరికీ నేను ఇచ్చే సలహా ఒక్కటే.. 'ధురంధర్ 2' సినిమాను ఒక పాఠంలా చదవండి. దీన్ని చూసి మీ చిత్రాల్లో మార్పులు చేసుకోండి' అని ఆర్జీవీ సలహా ఇచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.